
# స్పర్శ

పేపరు మొహానికి అడ్డంగానే వుంది కాని దృష్టి అంతా వాళ్ళ మీదే వుంది. బుల్లమ్మాయి అమ్మని పట్టుకుని వేళాకోళం ఆడుతూ - మెడ చుట్టూ చేతులు వేసి వూగుతోంది. చిన్నక్క పెద్దక్క ఒళ్ళో తలపెట్టుకుని సీరియస్‌గా సీరియల్ చదువుతోంది. పెద్దక్క వీపుకి వీపు ఆన్చి ముందుకూ వెనక్కీ వూగుతోంది పెద్దక్క కూతురు చిన్ని.



అమ్మ బుల్లమ్మాయిని చిర్నవ్వుతో భరిస్తూనే బియ్యంలో రాళ్ళు ఏరుతూ పెద్దక్కతో ఏవిటో మాట్లాడుతోంది.

నేను వాళ్ళకి కొంచెం దూరంలో కుర్చీలో కూర్చుని పేపరు మొహానికి అడ్డం వేసుకుని వాళ్ళని నా దృష్టిపథం నుంచి తప్పిపోకుండా చూసుకుంటున్నా.

బుల్లమ్మాయి ఈమధ్యనే డిగ్రీ పూర్తి చేసింది. దాని పెళ్ళి త్వరలోనే చెయ్యాలని ఇంటిల్లిపాదీ కొంచెం తొందరపడుతున్నారనే చెప్పుకోవాలి. పెద్దక్క ఈమధ్యనే వచ్చిన వైజాగ్ సంబంధం గురించి ప్రస్తావించగానే—

బుల్లమ్మాయి అమ్మని మరింత కావలించుకుని — "నాకు ఆ వైజాగ్ అబ్బాయి నచ్చలేదు—" అంది ఫ్రాంక్‌గా.

పెద్దక్క—"ఏవే! శుభమైన అబ్బాయి. మంచి సంబంధం—"

"ఏమో! నాకు నచ్చలేదు. అంతే!"

"నీకు ఎలాంటి మొగుడు కావాలేం?" అని చిన్నక్క వారపత్రిక నుంచి తల పక్కకు తప్పించి బుల్లమ్మాయిని ప్రశ్నించింది.

"అమ్మలాంటి మొగుడు కావాలి. అమ్మలానే నవ్వాలి. మాట్లాడాలి. భరించాలి. ముద్దు చెయ్యాలి. అంతా అమ్మలా నే వుండాలి. అలాంటి మొగుడు కావాలి!" అంది బుల్లమ్మాయి అమ్మని ముద్దుపెట్టుకుంటూ గారంగా.

నాలో ఈర్ష్య పాములా పడగ విప్పింది. ఇందాకట్నుంచీ చూస్తున్నా - అమ్మని వదలకుండా - దాని ఒక్కత్తి సొత్తే అయినట్టు వేలాడుతోంది.

తనకీ - అమ్మ ఒళ్ళో తల పెట్టుకుని పడుకుని - అమ్మ మెళ్ళో మంగళసూత్రాలు, నల్లపూసలు సవరిస్తూ, అమ్మ కళ్ళల్లోకి చూస్తూ మాట్లాడాలని - అమ్మ వీపుకి వీపు ఆన్చి కాళ్ళు బారచాపుకుని హాయిగా కాఫ్కా కథలు చదువుకోవాలని - అమ్మ చీర కొంగు నా నడుం చుట్టూ చుట్టుకుని అమ్మతో పాటు ఇల్లాంతా కలదిరగాలని - అమ్మ తలకి ఢీడిక్కుంకొడుతూ, అమ్మ 'అబ్బా' అన్నప్పుడల్లా - మందేస్తానంటూ నుదుటి మీద ముద్దు పెట్టుకోవాలని, అమ్మ తలారాస్నానం చేసి నెచ్చని ఎండలో తన నిడుపాటి వెంట్రుకలు ఆరబెట్టుకుంటుంటే- అమ్మ భుజం మీద తల వాల్చి - సోమరితనంగా - ఎదురుగా మామిడి చెట్టు రెమ్మమీద కూర్చుని, రెక్కలార్చుకుంటూ కాకి చేసే గోల వినాలని, అమ్మ పక్కలో పడుకుని ఒక కాలు అమ్మ మీద వేసి, ఒక చేయి తల కింద పెట్టుకుని మరో చేత్తో రీడర్స్ డైజస్ట్ ఎత్తి పెట్టుకుని చదువుకోవాలని - కానీ ఇందులో ఒక్క ఆశ అంటే ఒక్క ఆశాతీరేది కాదు.

అదే బుల్లమ్మాయి అయితే ఇరవై నాలుగ్గంటలూ అమ్మని పట్టుకుని వేలాడొచ్చు. అదేమీ ప్రపంచానికి అసహజం కాదు. అదే - తను చేస్తే ... మగ పుట్టుక పుట్టడమే శాపం అయింది. ఈ మీసాలు, గడ్డాలు, పాంట్సు, షర్టులు - తనని అమ్మ నుంచి వేరు చేశాయి.

చిన్నక్క నవ్వుతూ అంటోంది — "అయితే అమ్మనే చేసుకో. ఇంకా మొగుడెందుకు నీకు —" అని.

'పాపం నాన్న! నాన్నగారేమయిపోతారు'- బుల్లమ్మాయి వెక్కిరింతగా అంది.

సరిగ్గా అప్పుడే బయట్నుంచి నాన్నగారు లోపలికి రావడంతో సంభాషణ ఆగింది. ఆయన జోళ్ళు ఒక మూల విడిచి - వీళ్ళనంతా ఒకసారి ఆప్యాయంగా పరికించి లోపలికి వెళ్ళిపోయారు.

బుల్లమ్మాయి మీద మంటతో, ఎలాగైనా అమ్మని అక్కడ్నుంచి లేపాలని "అమ్మా! టీ కావాలి" అన్నాను.

అమ్మ వెంటనే బియ్యం చేట కింద పెట్టి లేచింది.

బుల్లమ్మాయి అయిష్టంగానే అమ్మని వదిలేస్తూ — "నీ ముద్దుల కొడుకు టీ అడగ్గానే టక్కున ఇస్తావ్. అదే నేనయితే ఇస్తావూ—" అని సాగదీసింది.

అమ్మ జగన్మనోహరంగా నవ్వి - "నా ముద్దుల కొడుకు కాబట్టే" అని నన్ను కళ్ళనిండుగా చూసుకుంది. ఆ చూపుకి నేను పరవశించి, స్పందించి స్పృశించబడి- మంచులో తడిసిన ముద్దమందారంలా నిండుగా కదిలిపోయి — ఒక్కసారి లేచి అమ్మని కావలించుకుని 'నువ్ నా ముద్దుల అమ్మవి కదూ—' అందామనుకున్నా. కానీ, కుదరదు. మగాడై పుట్టి చావడంకన్నా శాపం మరొకటి లేదు.

బుల్లమ్మాయి ఇక్కడ వుండి చావాచ్చుగా- మళ్ళీ అమ్మ తోకలా

కలిదిండి జయ

వంటింట్లోకి వెళ్ళింది.

చిన్నక్క — "నీ కొడుక్కి మాత్రం ఇమ్చుకుంటే చాలదు. నా క్కూడా—" అని ఇక్కడ్నుంచి కేకవేస్తూ పెద్దక్క చెయ్యి తీసి నడుం మీద పెట్టుకుని సీరియల్‌లో మునిగింది.

అమ్మ తర్వాత పెద్దక్క అంటే నాకు వచ్చేటంత ప్రేమ. చిన్నప్పుడు నాకు స్నానం చేయిస్తూ — సబ్బు నాకే ఇచ్చేది రుద్దుకోమని - ఎంత అరగదీసినా, అల్లరి చేసినా ముగ్దంగా నవ్వేది తప్ప, కోప్పడేది కాదు. - వేడి వేడి అన్నంలో యింత వెన్నముద్ద, అంత ఆవకాయ ముద్ద వేసి కలిపి పెట్టేది. పక్కింటివాళ్ళింట్లో జామకాయల దొంగతనం గొడవ నాన్నకి తెలీకుండా కాపాడేది. అప్పుడు అక్క మీద ప్రేమ పొంగుకొచ్చేది తనకి - పరిగెత్తుకుంటూ వచ్చి ధబీమని ఒళ్ళో వాలిపోయి 'పెద్దక్కా' అని కావలించుకుంటే - నా వుంగరాల జుత్తులో వేళ్ళు జొనిపి — "ఏరా! కన్నయ్యా!" అనేది.

ఇప్పుడు నాకు చావు ఎక్కడ వచ్చిందంటే — నా ప్రేమని మాటల్లో చెప్పలేను. పలుకు ఎప్పుడూ నాకు 'అపశృతి'లా ధ్వనిస్తుంది. అందుకే అవసరం వున్నంతమేర తుంచి తుంచి మాట్లాడగలను గాని - గోదావరీ ప్రవాహంలా, సూర్యకిరణంలా, సముద్ర తరంగంలా, రావిచెట్టు గాలిలా, ధ్వజస్తంభపు చిరుమువ్వల సవ్వడిలా నా హృదయంలో నిండిన ఎమోషన్స్ అన్నీ బయటపడేలా నేను మాట్లాడలేను.

అక్క చెయ్యి ఆప్యాయంగా పట్టుకుని కళ్ళలోకి చూస్తూ - అక్కతోపాటు సాయంత్రం నీరెండలో మా తోటలో తిరుగుతూ — అలా అయితే నా 'ప్రేమ'ని వెలిబుచ్చుకోగలను. కానీ కుదరదు. ఇరవై ఎనిమిదేళ్ళ మగాడ్ని అవ్వడమే అందుకు కారణం—

అమ్మ టీ తెచ్చి నాకు ఇచ్చింది. నేను అమ్మ చెయ్యి పట్టుకుని - కుర్చీలో కూర్చోబెట్టుకుని - నా సోదంతా చెప్పుకోవాలనుకున్నా - విన్న ఆఫీసులో జరిగిన మీటింగ్, కొలీగ్స్ హావభావాలు, ఎం.డి. నస, ఏమో ... ఇవన్నీ అమ్మకి చెబితే అర్థం అవుతుందీ!? అవ్వదేమో ... అదే అమ్మ అరచేతుల్ని మొహానికి ఆన్చుకుని వాటిని ముద్దు పెట్టుకుంటే ఎంతో హృద్యంగా తన భావన అర్థం అవుతుంది. కానీ, అలా చెయ్యలేని నిస్సహాయ మగస్థితి.

టీ తాగి నిమ్మగా నా గదిలోకి పోయాను. తల దువ్వుకుంటున్నా బయటకు పోయే ప్రయత్నంగా - అద్దంలో చిన్ని ప్రతిబింబం చూసి వెనక్కి తిరిగి చూశాను.

చిన్ని - దాని విశాలమైన కళ్ళు మురుగ్గా అటు ఇటు కదులుతుంటే - ఎంతో ముచ్చటేసింది. దాని చిన్న గులాబీ పెదాలు అదురుతూ ఎగ్జైటింగ్‌గా వుండడం చూసి నాలో చిర్నవ్వు కదిలింది.

"ఇలా రావే చిన్నీ —" అన్నా చేతులు చాచి.

అది ఒక చూపు చూసి గిరుక్కున వెనక్కి తిరిగి పారిపోయింది. ఆ చూపు అర్థం నాకు తెలుసు. ఇప్పుడు అది పన్నెండేళ్ళ అమ్మాయి. తను ఆడదాన్ని అనే ఫీలింగ్ - నేను మగవాడ్ని అనే ఆలోచన - అప్పుడే దానికి వచ్చేసింది. ఈ ఎద మీద పడుకోబెట్టుకుని - ఆరుబయట వెన్నెల్లో చందమామ కథలు చెబితే "మా మంచి మామయ్య ... ముద్దుల మామయ్య" అని తన చిట్టి చేతులతో కావలించుకుని - తనని ముద్దు పెట్టుకున్న చిన్ని ఈ రోజు నేను విశాలంగా, ఆప్యాయంగా, ఆపేక్షగా చేతులు చాస్తే పరిగెత్తుకుపోయింది. ఎంత దౌర్భాగ్యం మగాడై పుట్టడం? అదే, బుల్లమ్మాయి పిలిస్తే అది అలా చేసేదా?

మనస్సంతా మరీ కకావికలమైపోయింది. బయటకు వచ్చా. రోడ్డున పడి నడుస్తున్నా- 'స్పర్శ' ఎంత గొప్పది. ఎందుకు దానికి ఇంత హిపోక్రసీ అంటగట్టారు! అమ్మ కడుపులో తొమ్మిది నెలలు- ఒడిలో కొన్ని సంవత్సరాలు పెరిగిన తాను ఈ రోజు అమ్మని కావలించుకోలేడు.

అమ్మని కావలించుకుంటే ఎంత బావుంటుంది. ఎంత హాయిగా వుంటుంది. ఎంత గమ్మత్తుగా వుంటుంది. హిమాలయాలపై స్కైయింగ్ చేస్తున్నట్టు, పారాచూట్ కట్టుకుని ఆకాశంలో ఎగురుతున్నట్టు, నిండు పున్నాగ పూల చెట్టు క్రింద నిల్చుంటే- గాలికి పున్నాగ పూలు తన మీద సువాసనలు విరజిమ్ముతూ- జల జల రాలినట్టు గులాబీ రేకుల్ని పెదాలకు ఒత్తుకున్నట్టు- బయట వర్షం కురుస్తుంటే, లోపల చిరు చలిగా వున్నప్పుడు వేడి వేడి పచ్చిమిరపకాయ బజ్జీలు తింటున్నట్టు, 'అమరావతి కథల పుస్తకం గుండెల మీద పెట్టుకుని మధ్యాహ్నం బద్ధకంగా ఒక కునుకు తీసినట్టు- రాత్రి, కిటికీ దగ్గరున్న పొగడ చెట్టు కొమ్మల్ని పట్టుకుని- నక్షత్రాలు వేలాడుతున్నట్టు కన్పించే హృద్యత్-' నిట్టూర్పు ఆలోచన్ల నుంచి బయటకు వచ్చాడు.

గతం ఎందుకో మరోసారి పులి పంజా విసిరినట్టు 'అనుభవాల్ని' విసిరింది.

తన క్లాస్మేట్ రాజేంద్ర ఎక్స్ట్రార్డినరీ చాప్. చదువులో క్లాసు, ఆటల్లో ఫస్టు, ఎక్స్ట్రా కరికులర్ ఏక్టివిటీస్‌లో సుపర్బ్. తనకి వాడంటే భలే ఎడ్మిరేషన్, ఎడొరేషన్. వాడ్ని ఆ సంవత్సరం కాలేజీ ప్రెసిడెంటుగా నిలబెట్టి తనే ప్రెసిడెంటుగా పోటీ చేస్తున్నంత వర్రీ అయ్యి- విపరీతమైన టెన్షన్‌తో కాన్వాస్ చేశాడు.

ఓట్లు లెక్కిస్తుంటే ఎంతో టెన్షన్. ఊపిరితిత్తులు పగిలిపోతాయా అన్నంత! ఏడు వందల నలభై రెండు ఓట్ల మెజారిటీతో రాజేంద్ర నెగ్గాడు అని తెలీగానే- తను బెలూన్‌లా పొంగిపోయాడు. నోట్లోంచి మాట రాలేదు. కళ్ళ నుంచి ఆనందాశ్రువులు. ఆ సంతోషాన్ని శరీరం కూడా తట్టుకోలేక వణికిపోయింది. పరిగెత్తుకుంటూ వెళ్ళి, వాడ్ని గట్టిగా కావలించుకుని మొహ మంతా ముద్దులు పెట్టేసుకున్నాడు. ఆ క్షణంలో తెలీలేదు. వాడు ఇబ్బందిగా ఫీల్ అవుతూ తనని వదిలించుకోవడానికి శతథా ప్రయత్నించాడని.

ఆ తర్వాత-

అది తల్చుకుంటే హృదయం ఇప్పటికీ అవమానంతో చచ్చిపోయినట్టవుతుంది.

-"సారథి గాడికి దూరంగా వుండడం మంచిదిరా బాబూ! వాడు హోమో సెక్సువల్- సందర్భం దొరికితే వదలడురా, ఉడుంలా కావలించుకుని లస్ట్ తీర్చుకుంటాడు. యు షుడ్ బి కేర్‌ఫుల్ విత్ సచ్ ఎగ్రెస్-" అని రాజేంద్ర కాంటీన్‌లో అంటే- అది వైల్డ్ ఫైర్‌లా కాలేజీ అంతా వ్యాపించింది. తన క్లాస్‌మేట్స్- తన దగ్గర వాళ్ళు తనని అనుమానంగా, ఆశ్చర్యంగా, అసహ్యంగా, జుగుప్సగా చూస్తుంటే-

తను... తను హోమో! ఆనందాన్ని 'స్పర్శ' ద్వారా చూపించినందుకు, మాటల ద్వారా చూపించలేకపోయినందుకు.

అదంతా గుర్తుకు వచ్చేసరికి పచ్చి పుండుని కెలికినట్టయ్యి- లోలోపల ఏదో వికారంగా అన్పించి- నీరసం ఆవరించి- ప్రక్కనే వున్న తెల్సున్న మెకానిక్ షెడ్డు ముందున్న స్టూలు మీద కూలబడ్డాడు. రోడ్డు మీద పోతున్న టూ వీలర్, ఫోర్ వీలర్- సిక్స్ వీలర్స్‌ని చూస్తున్నాడు.

మనసు మాత్రం ఇంకా గతం తాలూకు హేంగోవర్‌లోనే వుంది.

ఈ విషయంలో తను ఎప్పుడూ మానసికంగా దెబ్బలు తింటూనే వున్నాడు. అయినా బుద్ధి రాదు తనకు. ఎందుకో!! .

తనకు సహజంగానే కళలు అంటే అభిమానం. ముఖ్యంగా నృత్యం- సంగీతాలంటే ప్రాణం. యూనివర్శిటీలో తనతో ఎం.ఎస్‌సి. చేస్తున్న ప్రమీల నృత్యం చూసినప్పుడు-

ఏవో అపూర్వ లోకాల్లో విహరించిన అనుభూతి. ఆ అనుభూతిని మాటల్లోకి అనువదించాలంటే... ఓహ్... మాటలు ఎంత ఖాళీకుండలు..!

నృత్య ప్రదర్శన అయ్యింది. అందరూ ఆమెని అభినందిస్తున్నారు. ప్రశంసిస్తున్నారు. శుభాకాంక్షలందజేస్తున్నారు. ఆశీర్వదిస్తున్నారు.

తను- తన చుట్టూ ఒక లోకం వుందని, ఆ లోకానికి కొన్ని ఆచారాలు, కట్టుబాట్లు, పద్ధతులు వున్నాయని మరిచాడు. ఆమె- ఆమె నృత్యం విశ్వంలోని ఒకే ఒక వాస్తవం. మిగతాది అంతా భ్రమ. మంచుతెర. ఆమె నృత్యానికి స్పందించి, పల్లవించిన తన హృదయం ఒక్కటే వాస్తవం. మిగతాది అంతా భ్రాంతి, మూఢత్వం.

ట్రాన్స్‌లో కెళ్ళినట్టు వెళ్ళాడు ఆమె దగ్గరికి. వెళ్ళి ఏం చేశాడు? ఇప్పటికీ తల్చుకుంటే శరీరం సిగ్గుతో చితికిపోయినట్టవుతుంది.

వెళ్ళి- ప్రమీల చేతిని ఆప్యాయంగా అందుకుని ముద్దు పెట్టుకున్నాడు. ఒంగి ఆమె పాదాల్ని - తన ఈ అరచేతుల్తోనే మృదువుగా స్పృశించాడు.

ప్రమీల బెదిరిపోయింది. చుట్టూ వున్న లోకం ఆ 'స్పర్శ'ని తన నిచ్చలఖిడి తనానికి, కాముకత్వానికి చిహ్నం చేసింది. మరుక్షణం యూనివర్శిటీలో తనో పచ్చి కాముకుడుగా, అవకాశం వస్తే 'రేప్' చెయ్యగలిగే నీచుడుగా చిత్రీకరించబడ్డాడు. బస్సులో - అవకాశం వచ్చిందని ఆడవాళ్ళ మీద పడుతూ పైశాచికానందాన్ని పొందే నీచ మగతనం- మళ్ళీ తనలో చూశారు యూనివర్శిటీ అమ్మాయిలు. అల్లంత దూరంలో తను కనిపిస్తేనే తప్పించుకు పోయేవారు.

ఈ అనుభవాలతో, ఒంటరితనంతో తనలో తాను ముడుచుకుపోయాడు. తర్వాత తనని ఎవరూ స్పందించలేకపోయారు. స్పందించేటంత ఆహ్వానాన్ని తన హృదయంలో తను కల్పించలేదు. దాన్ని ముక్కలు ముక్కలుగా నరికి, హింస పెట్టి, శిలువ వేసి సమాధి చేశాడు.

ఎం.ఎస్‌సి. పూర్తయ్యింది. ఒక ప్రముఖ మెడికల్ కంపెనీలో రిప్రజెంటేటివ్ అయ్యాడు.

* * *

ఆ అమ్మాయిని చూడగానే తనకి మనసు మళ్ళీ ఎత్తుకవో చెమర్చింది. కాళ్ళకి హంసల పట్టీలతో, పట్టు పరికిణీ- ఓణీతో పొడుగాటి వాలు జడతో- జడ నిండుగా మల్లెలతో- ఆ నడక, సోయగం- చిర్నవ్వు, చందమామ కులుకు, ఆ కళ్ళు- నక్షత్రాలు వెలుగులతో ఇంద్ర ధనస్సులా నిండుగా



### కింద

"నాకింద తొంభై మంది పనిచేస్తున్నారు తెలుసా?"
"ఇంతకీ నీ జీతం ఎంత?"
"జీతం ఎంతయితేనేం. నాలుగంతస్థులపైన మా ఆఫీసు" గర్వంగా చెప్పాడు అటెండర్ అప్పారావు

హిమజారమణ

[redacted] స్పర్శ

ఒయ్యారంగా కావ్య నాయికలా కనిపించింది. చూస్తున్న కొలదీ ఆ సొగసుని స్వంతం చేసుకోవాలనిపించింది.

ఆ అమ్మాయి రూపమే- ముద్రగా, ధ్యానంగా, నిద్రగా, వూపిరిగా, తిండిగా, నిర్నవ్యుగా- అన్నీనూ- అంతానూ- ఆమే!

తల్లికి విషయం తెల్పింది. తండ్రికి చెప్పింది. 'సరే' అనుకున్నారు. లక్ష్మీదేవి తన భార్య అయ్యింది.

మొదటి రాత్రి-

లక్ష్మీదేవి వేళ్ళ కొసలు తనకి తగలగానే తన శరీరం సితార అయ్యింది. తను వంగి ఆమె చుబుకం ఎత్తి, పెదవుల్ని ముద్దాడగానే ఆకాశం నవ్వింది, చంద్రుడు ఉదయించాడు. రెండు చేతులు చాచి ఆమె భుజాల్ని పట్టుకోగానే- ఆమె కనురెప్పలు సిగ్గుతో వాలి, ఆమె పెదవులపై చిర్నవ్వు ముగ్ధ మనోహ రంగా కనీ కన్పించకుండా కన్పించినప్పుడు- ఆమె శరీరం, సన్నగా కంపించినప్పుడు మోహావేశంతో పరవశమై నేను ఆమెని కావ లించుకుంటే-

ఆ స్పర్శ- కదలి తరంగమై, నా శరీరాన్ని మనసుని, బుద్ధిని చుట్టబెట్టి కేంద్రీకరించి- నన్నేవో లోకాల్లోకి పంపింది. అక్కడ నేను కోయిలలా పాడాను. పారిజాతంలా వికసించాను. చంద్రవంకలా నవ్వాను. నటరాజులా నృత్యం చేశా. సరస్వతిలా గానం చేశా. ఈ



## గుండె నొప్పి

బాగా గొంతు పెంచి సంగీత సాధన చేస్తే గుండె నొప్పులు రావట'' చెప్పాడు సుబ్బారావు.
అది సరే! విన్నవాళ్ళకు మాత్రం గుండె నొప్పి గ్యారంటీనట సవరించాడు సార్వభౌమరావు.

హిమజారమణ

ప్రపంచాన్నే నా గుప్పిట బిగించి, నేను సృష్టి స్థితి లయ కారకుడ్నైన మహోన్నతమైన అనుభూతిని నాకు అనుభవంగా మార్చిన ఆమె స్పర్శ-కి నేను జన్మ జన్మాంతరాలకూ కృతజ్ఞుడ్ని.

తెల్లవారింది.

ప్రక్కన చూస్తే లక్ష్మీదేవి లేదు. ఎప్పుడూ అసంతృప్తితో, అసంపూర్ణంగా వుండే నేను- ఆ రోజు ఉదయం పూర్ణత్వం సిద్ధించిన పురుషుడిలా- జ్ఞానం పొందిన బుద్ధుడిలా- నిండుగా మారానూ- అంటే 'స్త్రీ' నువ్వే కారణం- ఆ నీకు కోటి- శతకోటి నమస్కారాలు- మనసులో అనుకుని- లేచి, వరండాలోకి నడిచి, బయట ప్రొద్దుతిరు గుడు పూల నిండు పసుపును చూసి ముగ్ధుడ్ని అవుతూ అప్పుడే వుదయిస్తున్న బాల భానుడి కిరణాల్ని తలెత్తి చూసి, అది సన్నగా మెత్తగా కళ్ళల్లోకి గుచ్చుతుంటే- కళ్ళు ఆర్పి- తెరుస్తూ నవ్వుకుంటుంటే-

సన్నటి ఏడుపు ధ్వని-

విని నిలువడిపోయి- నీరు కారిపోయాను. ఆ స్వరం లక్ష్మీదేవిది. తనని పూర్ణ పురు షుడ్ని చేసిన దేవతది.

"ఎందుకమ్మా కన్నీళ్ళు. ఏం జరిగింది తల్లీ చెప్పు-'' అత్తగారి ఆతృత.

లక్ష్మీదేవి ఏడుపు ఉధృతం అవుతోంది. నేను శిలా విగ్రహమే అయ్యా. ఒక్క సమ్మెట దెబ్బ చాలు ఈ తీర్చి దిద్దబడిన శిలా విగ్రహం ముక్క ముక్కలై శిథిలమవ్వ డానికి!

"చెప్పమ్మా! రాత్రి ఏం జరిగింది. అల్లుడు నిన్ను ఏమైనా బాధించాడా...''

"......''

"ఏం చేశాడు చెప్పు తల్లీ. అలా ఏడుస్తుంటే ఏకధారగా నాకు మాత్రం ఏం తెలుస్తుంది. చెప్పు-''

"....''

"నిన్ను కోరి కావాలని, వరించి వచ్చిన వాడు నిన్ను బాగా చూసుకోలేదా? ఏం జరిగింది-''

"ఆయన... ఆయన...''

"చెప్పమ్మా-''

"మగవాడు కాదమ్మా- నపుంసకుడు-''

సమాధులు పగిలి- దయ్యాలు వికటాట్ట హాసాలతో నన్ను చుట్టుముట్టి నర్తిస్తుంటే- నిర్వీర్యుడ్నయ్యా. వణికిపోయా-

"ఊరికే అలా కావలించుకుని రాత్రంతా కూర్చున్నాడమ్మా- ఏమీ చెయ్యడు. ఎంతో విసుగు వచ్చింది నాకు. నాకు భయంగా వుంది ఆయన నపుంసకుడని-''

నాకు భావుకత, మన్నితత్వం, స్పందన నన్ను హోమో సెక్సువల్‌ని చేసింది, కాముకుడ్ని చేసింది, ఇదిగో ఇప్పుడు నపుంసకుడ్ని చేసింది.

నాకు ఇప్పుడు-
నవ్వాలనిపిస్తోందా?
ఏమో!
ఏడవాలనిపిస్తోందా?
ఏమో!
ఏడుస్తూ, నవ్వుతూ
పిచ్చివాడ్నవ్వాలనిపిస్తోందా?
ఏమో! ఏమో!

